# టోక్యో కు వెళ్లనున్న విదేశాంగ కార్యదర్శి

ఏప్రిల్ 22, 2014

విదేశాంగ కార్యదర్శి శ్రీమతి సుజాత సింగ్ ఏప్రిల్ 23-26 లలో టోక్యో కు వెళ్లనున్నారు. ఆమె అక్కడ జాపనీస్ వైస్ ఫారిన్ మినిస్టర్ అకీటక సాయికి తో ద్వైపాక్షిక , ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై సంప్రదింపులు జరుపుతారు.

జపాన్ విదేశాంగ శాఖలో సమావేశాలే కాకుండా , జాపనీస్ రక్షణ శాఖ , ఆర్థిక , వ్యాపార మరియు పరిశ్రమల శాఖ మరియు జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ లోని తన సహచరులతో కూడా విదేశాంగ కార్యదర్శి చర్చలు జరుపుతారు. జపాన్ లోని విద్యావేత్తలను మరియు మేధావులను ఉద్దేశించి ఆమె మాట్లాడతారు మరియు కొందరు జాపనీస్ మహిళా నాయకులను ఆమె కలుస్తారు.

విదేశాంగ కార్యదర్శి తన జపాన్ పర్యటన ను వార్షిక శిఖర సమావేశములలో నిర్ణయించబడిన ఐడియాలను మరియు ప్రాజెక్టులను అమలు చేసే విధానాలను చర్చించటానికి తద్వారా భారత్-జపాన్ వ్యూహాత్మక మరియు విశ్వ భాగస్వామ్యము ను ముందుకు తీసుకు వెళ్ళేందుకు, ఉపయోగించుకుంటారు.

న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 22, 2014